

సమస్యల 'లొద్దిగూడ'

- రోడ్డు లేక రాకపోకలకు ప్రజల ఇబ్బందులు
- 6 కిలోమీటర్లు నడిస్తేనే నిత్యావసర సరుకులు

6

ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తాం

జీభత్స, ఏజీఎం(ఫైనాన్స్), శ్రీరాంపూర్ ఏరియా



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శ్రీరాంపూర్, మార్చి 6 (ఆంధ్ర జ్యోతి): ఆర్థిక సం బంధిత సమస్య లతో తమను క లిసే సింగరేణి ఉ ద్యోగుల సమస్య లు పరిష్కరిస్తామ ని శ్రీరాంపూర్ ఏరియా ఏజీఎం (ఫైనాన్స్) ఈ. బీభత్స పేర్కొన్నారు. నూ తనంగా బాధ్యతలు చేప ట్టిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి : ఇంటి రుణానికి సం బంధించిన వడ్డీ చెల్లింపుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పరిష్కరించారు ?

ఏజీఎం : 1533 దరఖాస్తులు స్వీక రించాం. అన్నింటికి అనుమతి లభిం చింది. 1000 దరఖాస్తులను పరిష్కరించాం.

ఆంధ్రజ్యోతి : కొంతమంది ఉద్యో గులకు ఆదాయపు పన్ను శాఖ జరిమా నా ఎందుకు విధిస్తోంది ? పరిష్కారం ఏమిటి ?

ఏజీఎం : కొంతమంది ఉద్యోగుల స్వయంకృతాపరాధం వలన ఆదాయపు పన్ను శాఖ జరిమానా విధిస్తోంది. త్వర లో సదస్సులు ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పిస్తాం.

ఆంధ్రజ్యోతి : మెడికల్ రీయింబర్స్ మెంట్ డబ్బులు తక్కువగా ఇస్తున్నారు. దానిపై కూడా ఆదాయపు పన్ను విధి స్తున్నారు. ఎందుకు ?

ఏజీఎం : నిమ్స్ ఆస్పత్రి టారిఫ్‌ను ఆధారం చేసుకొని రీయింబర్స్‌మెంట్ డ బ్బులు వస్తున్నాయి. ఆ డబ్బులపై దేశ వ్యాప్తంగా ఆదాయపు పన్ను పడుతోం ది. ఉద్యోగులు క్లెయిమ్ చేసుకోవాలని ఆ దాయపు పన్ను శాఖ సూచిస్తోంది.

ఆంధ్రజ్యోతి : శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఎంత మేర ఆదాయపు పన్ను ఆ దాయపు పన్ను శాఖకు వెళ్తోంది ?

ఏజీఎం : దాదాపు నెలకు 5 కోట్ల రూపాయల నుంచి 6 కోట్ల రూపాయల వరకు పన్ను చెల్లిస్తున్నారు.

కరకట్టల నిర్మాణానికి సమాయత్తం

- బడ్జెట్‌లో రూ. 250 కోట్లు కేటాయింపు
- రాళ్లవాగు బ్యాక్ వాటర్‌తో ముంపు గండం
- జిల్లా కేంద్రంలో ఏటా మునుగుతున్న కాలనీలు
- ప్రభుత్వ నిర్ణయంతో తప్పనున్న ముంపు బాధలు



నీట మునిగిన మాతా శిశు ఆసుపత్రి భవనం (ఫైల్)



జిల్లా కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న రాళ్లవాగు (ఫైల్)

మంచిర్యాల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించాలనే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే సమ యం ఆసన్నమైంది. కరకట్టల నిర్మాణానికి అవసర మైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీ స మావేశాల్లో ప్రవేశపెట్టింది. దీంతో ఇన్నాళ్లుగా ముం పు బాధలు పడుతున్న జిల్లా కేంద్రంలోని పలు కా లనీల ప్రజలకు ఆ బాధలు తప్పినట్లవుతోంది. వ ర్షాకాలంలో రాళ్లవాగు ఉప్పొంగి ఏడెనిమిది కాలనీలు నీట మునుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న నీటిపారుదలశాఖ అధికారులు వాగుకు ఇరువైపులా కరకట్టల నిర్మాణానికి అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అం దజేశారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి పెద్ద మొ త్తంలో నిధులు, భూ సేకరణ అవసరం అవుతుం డగా తలకు మించిన భారంగా భావించిన కేసీఆర్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను పక్కనబెట్టింది.

రెండు సంవత్సరాలుగా ముంపు....

వరుసగా రెండు సంవత్సరాలుగా జూలైలో కురి సిన భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలో జనజీ వనం అతలాకుతలం అయింది. అంతకు ముందు సంవత్సరం జూలై 13న కుండపోతగా వర్షం కురవ డంతో జిల్లా కేంద్రంలోని వాగులు పొంగి పొర్లి గోదా వరి ఉప్పొంగింది. ఈ కారణంగా వాగుల్లో నీరు ఎ దురెక్కి నివాస గృహాల్లోకి చేరింది. అర్ధరాత్రి ఒక్కసా రిగా వరదలు రావడంతో ప్రజలు తేరుకొనేలోపే కా లనీలు నీట మునిగాయి. భారీ వరదల కారణంగా ఏడెనిమిది కాలనీలు 48 గంటల పాటు నీటిలోనే మగ్గాయి. తిరిగి గత సంవత్సరం జూలైలో కురిసిన వర్షాలకు మళ్లీ ఆయా కాలనీలు నీట మునిగాయి. దీంతో ముందస్తుగా ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి సుర క్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న అధికార యంత్రాంగం పునరా వాస కాలనీలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

రాళ్లవాగులో మునిగిన కాలనీలు.....

రెండేళ్లుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. నదిలో చేరే అవకాశం లేక రాళ్ల వాగు, తోళ్లవాగుల్లో వరదనీరు ఎక్కడికక్కడే ని లిచిపోయి, పోటు కమ్మాయి. జిల్లా కేంద్రంలోని రాళ్ల వాగు బ్యాక్ వాటర్ కారణంగా పాత మంచిర్యాల, రెడ్డి కాలనీ, ఎల్ఐసీ కాలనీ, రాంనగర్, ఎన్టీఆర్ నగ ర్, బైపాస్ రోడ్డు, ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో పెద్ద మొత్తంలో ఇళ్లు మొదటి అంతస్థు వరకు నీట మునిగాయి. అలాగే తోళ్లవాగు నీరు కూడా నివాస గృహాల దరిదా పుల్లోకి చేరింది. దీంతో నీటి పారుదల శాఖ అధికా రులు గత సంవత్సరం ఆగస్టు 22, 23 తేదీలలో సర్వే జరిపి నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో పుట్టిన రాళ్లవాగు అటవీ ప్రాంతం గుండా ప్రవహించి జిల్లా కేంద్రానికి చేరు కుంటుంది. స్థానిక ఆర్ఆర్ నగర్, కార్మెల్ హైస్కూల్, గౌతమీనగర్, రెడ్డి కాలనీ, పాత మంచిర్యాల, రాంన గర్, ఎన్టీఆర్ కాలనీల మీదుగా ప్రవహించి గోదావ రిలో కలుస్తుంది. గత జూలైలో కురిసిన వర్షాల కార ణంగా రాళ్లవాగులో 139.20 మీటర్ల ఎత్తున నీరు ప్ర వహించినట్లు అధికారులు గుర్తించారు. పాత మంచి ర్యాల వంతెన వద్ద 48006.35 క్యూసెక్కుల నీరు వాగు గుండా ప్రవహించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే తోళ్లవాగుకు పై ఉన్న చింతల చెరువు నుంచి వరద తాకిడి పెరగడంతో నివాస గృహాల్లోకి నీరు చేరింది.

రూ. 234.86 కోట్ల అంచనాతో....

మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగుకు కరకట్టల నిర్మాణం చేపట్టడం ద్వారా వరదను నివారించడానికి పట్టణంలోని కార్మెల్ స్కూల్ బ్రిడ్జి నుంచి 5.7 కిలో మీటర్ల పొడవున 140 మీటర్ల ఎత్తుతో ఇరువైపులా కరకట్టలు నిర్మించాలని, అలాగే గోదావరి నది ఎడ మవైపు ఒడ్డున రాళ్లవాగు కలిచే చోట 2 కిలోమీటర్ల పొడవున కూడా కరకట్ట నిర్మాణం చేపట్టవలసి ఉం డగా, ఆ మేరకు నివేదిక తయారు చేశారు. ఇందు కోసం ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం సుమారు రూ. 234 కోట్ల 86 లక్షల 33 వేలు ఖర్చవుతుందని ప్రాథ మికంగా అంచనా వేశారు. ఇందులో కరకట్టల నిర్మా ణానికి అవసర మైన పట్టా భూముల...

(తరువాయి 7లో)

పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతం పెంచాలి



మాట్లాడుతున్న దాగం మల్లేష్

కాసిపేట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి దాగం మల్లేష్ అన్నారు. ఆదివారం సోమగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనా భా ప్రతిపాదికన ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు సుప్రీంకోర్టు, హై కోర్టు జడ్జీల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ రిజర్వే షన్‌లు అమలు చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితులపై హింస, దాడులు, అత్యాచారా లు, దోపిడిలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల రహిత స మాజం కోసం ఈ నెల 10,11, 12 తేదీల్లో విజయవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమావేశాల పోస్టర్లను విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పో చం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, నాయ కులు దుర్గం సుధాకర్, గోపి, చొప్పదండి శ్రీనివాస్, శ్రీనివాస్, రాకేష్, రాయమల్లు, సతీష్ పాల్గొన్నారు.

వాకర్స్ సొసైటీ అధ్యక్షుడిగా రామస్వామి



నూతన కమిటీని సన్మానిస్తున్న సభ్యులు

చెన్నూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : చెన్నూ రు వాకర్స్ సొసై టీ అధ్యక్షుడిగా మేకల రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆదివారం చెన్నూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదా నంలో జరిగిన కార్యక్రమంలో నూతన కమి టీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గట్ల చందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ కలీల్, సంయుక్త కార్యదర్శిగా మల్లేష్, కార్యవర్గసభ్యులుగా నూకల సురేష్, గుర్రం మహేష్, గౌరవాధ్యక్షులుగా రవి, పూర్ణచందర్ రావు, కారెంగుల రామయ్య, గుర్రం శ్రీనివాస్, మామిడి బాపుల ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించారు.

భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేస్తున్న అర్చకులు

చెన్నూరు, మార్చి 9 (ఆంధ్ర జ్యోతి) : పట్టణంలోని జగన్నాథ స్వామి ఆలయంలో ఆదివారం నూతన ధ్వజస్తంభ పునః ప్రతి ష్ఠాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిం చారు. భాజభ జంత్రీలు, మంగ ళవాయిద్యాలు, వేదబ్రహ్మణుల మంత్రో చ్చారణలు, భక్తుల కోలా హలం నడుమ ప్రతిష్ఠాపన కన్నుల పండగగా జరిగింది. ఉదయం చతుష్ఠాపనార్చనం, త్రయ చిత్రశాంతి, హోమాదులు, మహాపూ ర్ణాహుతి, నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ, మహాకుంభ సంప్రోక్షణ కార్య క్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహనాచారి, అనిల్‌చారీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు స్త్రీని గౌరవించాలి



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రిటైర్డు ప్రొఫెసర్ డాక్టర్ మహవాది రాంబాబ్

చెన్నూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ స్త్రీని గౌరవించాలని రిటైర్డు ప్రొఫెసర్ డాక్టర్ మహవాది రాంబాబ్ అన్నారు. చెన్నూ రులోని చోటా హనుమాన్ సేవా నిలయంలో ఆదివారం కొమ్మెర రాజేశ్వర్ రావు రచించిన సీతాచరితం, రుక్మిణి కళ్యాణం పుస్తకాలను ముఖ్య అతిథిగా హాజరై బాల్య మిత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నవరసాలను పండించే వారు, గుండెలు పిండే రచనలు చేసే వారినే కవులు అంటారన్నారు. రాజేశ్వర్‌రావు తన రచనలతో ప్రత్యేకత చాటుకున్నారన్నారు. పాఠ కులకు సులభంగా అవగతమయ్యేలా చక్కని సరళ భాషలో పద్యాలు రాశారని కొనియా డారు. అనంతరం పుస్తకరచయిత రాజేశ్వర్ రావు, రాజ్యలక్ష్మీ దంపతులను ఘనంగా శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శతావధాని ఎంవీ పట్వర్ధన్, పద్మాకర్, తహ సీల్దార్ రామ్మోహన్, సుభాష్, బాల్య మిత్రులు రామారావు, శంకర్‌లాల్ లాహోటి ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

జన్నారం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్య క్షుడు కల్లెడ భూమయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కల్లెడ భూమయ్య, గౌరవాధ్యక్షులుగా సేపూరి గోపాల్, రాష్ట్ర ఇన్‌చార్జిగా పురం శెట్టి నాగేష్, ఉపాధ్యక్షులుగా పెరుగు మల్లికార్జున్, అమరగుండ తిరుపతి, ప్రధానకార్యదర్శులుగా పాలాజీ శ్రీనివాస్, పరకాల మహేష్, కన్వీనర్ సందసు దర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాశెట్టి తిరుపతి, ఎండీ అలీం, కోశాధికారిగా అమరకొండ మల్లేష్, అధికార ప్రతినిధిగా సందెల తిరుపతి, కార్యదర్శిగా కోడి జుట్టు నరేష్, సంయుక్త కార్యదర్శిగా హస్సేన్, ప్రచార కార్యదర్శిగా నాగరాజు, ముఖ్య సలహాదారులుగా అంజన్నలను ఎన్నుకున్నారు.

వ్యభిచారం కేంద్రం నిర్వాహకులపై కేసు నమోదు

మంచిర్యాల క్రైం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్‌లో వ్యభిచారం చేయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీ ణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల పట్టణం రాజీవ్‌నగర్‌లో ఓ మహిళ తన ఇంటిని వేరొకరికి వ్యభిచారం కోసం ఇంటిని అద్దెకు ఇచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారంతో ఆదివారం ఆఇంటిపై రైడ్ చేసి ఇంటి యజమానురాలితో పాటు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ పరారీలో ఉంద ని ఎస్ఐ తెలిపారు.

డీటీఎఫ్ కమిటీ ఎన్నిక

మంచిర్యాల క్రైం, మార్చి 9 (ఆంధ్ర జ్యోతి): డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నూతన కమి టీని ఆదివారం సీవీ రామన్ కళాశా లలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడి గా ఆసంపల్లి రమేశ్, ఉపాధ్యక్షుడిగా బి. కుమార్, నాగలక్ష్మీ, పత్తి సంతోష్, ప్రధాన కార్యదర్శి మోదె జయ క్రిష్ణ, జిల్లా కార్య దర్శిగా ప్రకాశ్, కళావతి, అప్పారావు, సురేశ్‌లు, రాష్ట్ర కౌన్సిల ర్‌గా జాకీర్ ఉస్సేన్, చిలుక సంతో ష్‌లు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వి ష్ణు వర్ధన్, సభ్యులుగా శ్రీనివాస్, రాజన్నలు ఎన్నుకున్నారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలపై సర్వే..

- జిల్లాలో ఎంపిక చేసిన 55 పాఠశాలల్లో నేటి నుంచి ప్రారంభం



పాఠశాలలో ప్రాథమిక స్థాయి విద్యార్థులు

కోటపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయనే దానిపై సోమవారం నుంచి సర్వే ప్రారంభించేందుకు విద్యాశాఖ సిద్ధమైంది. చతుర్విధ ప్రక్రియలు సాధించేలా కృత్యా ధార బోధన కొనసాగేలా విద్యాశాఖ పాఠశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టింది. విద్యార్థులు సొంతంగా చదవడం, రాయడం ఇందులో భాగం కాగా వారి చదు వులు ఎలా కొనసాగుతున్నాయనే దానిపై గుర్తిం చేందుకు జిల్లాలో ఎంపిక చేసిన 55 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని రెండవ తరగతి విద్యార్థులతో సర్వే చేపట్టనుంది. ఈసర్వే మూడు రోజుల పాటు కొన సాగ నుండగా సర్వే అనంతరం వారి సామర్థ్యాలకు తగిన విధంగా అభ్యసన జరుగుతుందా లేదంటే మెరుగైన బోధనను ఎలా అందించాలనే దానిపై తదుపరి నివేది కల ద్వారా విద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది.

● మూడు రోజుల పాటు ....

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల కు దీటుగా అభ్యాసన ప్రక్రియలను మెరుగు పరిచేం దు కు విద్యాశాఖ అనేక కార్యక్రమాలను అమలు చేస్తుం ది. తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తుండగా ఈ కార్య క్రమం అమలుతీరుపై ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లెవెల్ న్యూమరిక్ స్కిల్స్) శాంపిల్‌సర్వేను మూడు రోజు లపా టు చేపట్టనున్నారు. సర్వేను సీఆర్పీలతో పాటు డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులను సర్వే కోసం ఎంపిక చేశారు. ఈ నెల మొదటి వారంలోనే సర్వేకు సంబం ధించి జిల్లా స్థాయిలో శిక్షణను సైతం ఇప్పిం చారు. వీరంతా పాఠశాలలకు వెళ్లి తెలుగు, ఆంగ్లంలో చదవ డం, రాయడంతో పాటు గణిత ప్రక్రియలను పరీక్షిం చనున్నారు. ఈ నెల 10న తెలుగు, 11న గణితం, 12న ఆంగ్లంకు సంబంధించి ఒక్కోవిద్యార్థి ఏమేరకు నేర్చు కున్నారు, ఇంకా ఏంకావాలి అనే వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయనున్నారు. ఎంపిక చేసిన పాఠ శాలల్లోని రెండవతరగతిలో 8మంది విద్యార్థులపై ఈ సర్వే కొనసాగనుంది. అయితే ఎంపికైన పాఠశాలల్లో వందశాతం విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని సర్వే నిర్వహణకు సహకరించాలని జిల్లా విద్యాశాఖ మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలను ఆదేశించింది. మరింత మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి సర్వే నివేదికను జిల్లా విద్యా శాఖకు పంపిన అనంతరం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంకా ఏమైనా మార్పులు చేయాలా లేదంటే ఇదే ప్రక్రియను కొన సాగించాల అనే దానిపై విద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది.

సామర్థ్యాల పరిశీలనపై సర్వే



విద్యార్థుల సామర్థ్యాల పరిశీలనపై ఎంపిక చేసిన పాఠశాలల్లో సోమవారం నుంచి సర్వేను చేపట్టనున్నాం. ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు సాధించేలా ప్రభుత్వం పలు సంస్కరణలను అమలు చేస్తుంది. తొలిమెట్టు కార్యక్రమాల ద్వారా కృత్యాధార బోధన అందిస్తున్నాం. కార్యక్రమాల అమలును ఎప్పటి కప్పుడు పరిశీలి స్తున్నాం. అభ్యాసన సామర్థ్యాలపై సర్వే అనంతరం ఫలితాల ఆధారంగా ఎలాంటి మార్పు లు తీసుకోవాలనే దానిపై తుది నివేదిక ఆధారంగా నిర్ణయిస్తాం.

- ఎస్. యాదయ్య, డీఈవో, మంచిర్యాల

అసంపూర్తిగా కమ్యూనిటీహాల్ భవనం

- భవనం అందుబాటులోకి వస్తే పేదల పెళ్లిళ్లకు ఉపయోగం



అసంపూర్తిగా పనులతో నిలిచిపోయిన పాతమంచిర్యాల కమ్యూనిటీహాల్ భవనం

మంచిర్యాల క్రైం, మార్చి9 (ఆంధ్రజ్యోతి): మంచి ర్యాల పట్టణం పాత మంచిర్యాలలో కమ్యూనిటీ హాల్ భవనం పనులు పూర్తికాక పేదల కోసం నిర్మిం చిన ఈ భవనం అందుబాటులోకి రాలేదు. భవ నం 80శాతం పూర్తి అయినప్పటికీ లోపల చలువరాయితో పాటు దర్వాజ, కిటికీలు అమర్చకపోవడం, హాలు ముందు ఫ్లోరింగ్‌చేయక పోవడం వంటి పనులు నిలిచి పోవడంతో ఈ భవనం అందుబాటు లోకి రాలేదు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ మాజీ చైర్‌ప ర్సన్ పెంట రాజయ్య, పాత మంచిర్యాలలో పేదల కోసం ఈ భవనా న్ని నిర్మించాలని పాత మంచిర్యాలలో సుమారు 25గుంటల భూమిని కేటాయించి 2003 జన వరిలో శంఖు స్థాపన చేశారు.

దీని కోసం సీపీ డీ నిధుల ద్వారా రూ.50లక్షలను నిధులు కేటాయించగా అవి సరిపోక పోవడంతో మరో 20లక్షల నిధులను కేటాయించి నిర్మాణ పనులను



అసంపూర్తి పనులతో నిలిచిపోయిన పాతమంచిర్యాల కమ్యూనిటీహాల్ భవనం

చేపట్టారు. నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టినప్పటికి ఎమ్మెల్యే ఎ న్నికలకు రావడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా పనులు నిలిచిపోయా యి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేంసాగర్‌రావు వి జయం సాధించారు. అప్పటి నుంచి భవన నిర్మాణ పనులు మళ్లీ ముందుకు సాగడం లేదు. ఈ భవనం అందుబాటులోకి వస్తే పాత మంచిర్యాల, రంగబాట ప్రజలకు చిన్న చిన్న శుభకార్యాలకు ఉచితం గా అందుబాటులోకి వచ్చి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారడం తో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు స్పందించి భవనం పనులు పూ ర్తయ్యేలా చర్యలు చేపట్టి అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పాత మంచిర్యాలతో పాటు రంగపేట, రాళ్లపేట, వేంప ల్లి ప్రజలకు అందు బాటులోకి తీసుకరావాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

భవనం పూర్తి చేయాలి...

అసంపూర్తిగా ఉన్న భవన పనులను స్థానిక ఎమ్మె ల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పూర్తిచేసి అందుబాటు లోకి తీసుకరావాలి. ఈ భవనం పూర్తయితే పేదల శుభ కార్యాలయాలకు ఎంతో ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్ కూడ పాత మంచి ర్యాలకు చెందినవారే. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి భవనం పూర్తిపనులు చేపట్టి అందుబాటులోకి తీసుకరావాలి.



రైతు బొలిశెట్టి కిష్టయ్య

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



విశ్వేశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఏఈ : వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. తాగునీటి పథకాల పైప్‌లైన్, ఇతర మరమ్మతులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : మిషన్ భగీరథ ద్వారా ఎన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారు?

ఏఈ : మిషన్ భగీరథ పథకం ద్వారా 112 గ్రామాలకు తాగునీటి అందిస్తున్నాం. తరుచూ పర్యవేక్షిస్తూ సమస్యలు రాకుండా చూస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : మిషన్ భగీరథ నీరు చేరని గ్రామాల్లో ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతున్నారు?

ఏఈ : మిషన్ భగీరథ నీరు చేరని గ్రామాలను గుర్తించాం. అక్కడ చేతి పంపులు, బావులు, మోటర్ల ద్వారా నీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది కదా?

ఏఈ : అటవీ ప్రాంత గ్రామాల్లో నీటి ఎద్దడి గ్రామాలు 28 ఉన్నాయి. ఏప్రిల్, మే నెలల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయి. అలాంటి గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు అందించేందుకు ఏర్పాట్లు చేశాం.

- కెరమెరి, (ఆంధ్రజ్యోతి)

సమస్యల 'లొద్దిగూడ'

- కనీస సౌకర్యాలు లేక గ్రామస్థుల అవస్థలు
- రోడ్డు లేక రాకపోకలకు ప్రజల ఇబ్బందులు
- ఆరు కిలోమీటర్లు నడిస్తేనే నిత్యావసర సరుకులు

జైనూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. నీటి కుళాయి కనెక్షన్ కూడా లేని గ్రామాలకు విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ అందిస్తున్నామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 79ఏళ్ల దాటినా, ప్రభుత్వా లు మారినా లొద్దిగూడ వాసులకు కనీసం కాలి నడకన వెళ్లేందుకు కూడా సరైన రోడ్డు లేక పోవడం తీరని వ్యథగా మారింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఉన్న ఓ మారుమూల గ్రామం లొద్దిగూడ. లొద్దిగూడలో గోండు, కొలాంకు చెందిన 20కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామస్థు లందరు వ్యవసాయంపైనే ఆధారపడి పొట్టపోసు కుంటున్నారు. సుమారు 160మంది జనాభా కలిగిన ఈ గ్రామంలో సమస్యలు పేరుకుపోయాయి. గ్రామం లో ఆరుగురుకి మాత్రమే ఆసరా పింఛన్లు అందు తున్నాయి. కొన్ని రోజుల క్రితం మరో 9మంది ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ మంజూరవలేదు. 20 కుటుంబాల్లో 16 కుటుంబాలకే రేషన్‌కార్డులు ఉన్నాయి. వారంత నెల నెలా పింఛన్, రేషన్ బియ్యం కోసం సుమారు ఆరు కిలో మీటర్ల దూరం లో దబోలి గ్రామపంచాయతీకి అడవుల్లో గుట్టలు ఎక్కుతూ, దిగుతూ నడవాల్సిన పరిస్థితి నెల కొంది. వారు వెళ్లిన సమయంలో సిగ్నల్స్ సమస్య ఉంటే రోజంతా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉంటుంది.



రేషన్ సరుకుల కోసం ఎడ్లబండిపై వెళ్తున్న గ్రామస్థులు



లొద్దిగూడ గ్రామానికి వెళ్లే రోడ్డు ఇదే

● కాలినడకనే..

రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎటువైపు వెళ్లాలన్నా కాలినడక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. కాలినడకనే వాగులు వంకలు దాటుతూ నిత్య నరకం అనుభవిస్తున్నామని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన చెందు తున్నారు. ప్రతినెలా రేషన్ సరుకులకోసం దబోలికి వచ్చి తలపై మూట పెట్టుకుని కాలినడకన వాగులు, ఎత్తయిన కొండలను దాటుతూ తీసుకు వెళ్లాల్సి వస్తోందని వాపో తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబు లెన్స్ కూడా రాదని చెబుతున్నారు. ఈ గ్రామస్థులు తమకు రోడ్డు సౌకర్యం కావాల ని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. వ్యవసాయ పంటలు అమ్ముకునేందుకు ఎడ్ల బండి కట్టుకొని అతి కష్టంపై రావాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. కనీసం మట్టి రోడ్డు నిర్మాణమైనా అధికారులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చెలమ నీటిని తాగుతున్నాం..

మిషన్ భగీరథ నీరు ఇప్పటికీ అందకపోవడంతో చెలమ నీటినే తాగుతున్నాం. మా గ్రామం చుట్టు వాగు ఉంది. ఊరు వెలిసినప్పటి నుంచి వాగుపక్కన చెలమ ఏర్పాటు చేసుకుని తాగునీరు తెచ్చుకుం టున్నాం. ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా తాగునీటి కోసం బావి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.



- సిడాం మారుతి, లొద్దిగూడ

రేషన్ కోసం తిప్పలు..

లొద్దిగూడకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దబోలి గ్రామం నుంచి బియ్యం తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు సౌకర్యం లేక పోవ డంతో గుట్టల్లో నుంచే కాలినడకన వెళ్లాలి. కొందరు ఎడ్లబండిపై వెళ్లి తెచ్చుకుంటున్నారు. అధికారులు రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకొని కష్టాలు గట్టెక్కించాలి.



- సిడాం రాధాబాయి, లొద్దిగూడ

విద్యుదాఘాతంతో వివాహిత మృతి



తిరుమల(ఫైల్)

లక్షెట్టిపేట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యా లలో ఆదివారం విద్యుదాఘాతంతో గంధం తిరుమల(42)అనే వివా హిత మృతి చెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సైతో పాటు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం తిరుమల స్నానం చేసేందుకు బకెట్‌లో నీళ్ల పోసి హీటర్ పెట్టింది. హీటర్ తీస్తున్న క్రమంలో ఒక్కసారిగా షాక్ కొట్టడంతో తిరుమల స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యుల గమనించి వెంటనే 108లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు చెప్పారు. మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు. తిరుమల తల్లి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ తెలిపారు.

నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత



పోలీసులు పట్టుకున్న నకిలీ విత్తనాలు

కన్నెపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుర్జాపూర్ గ్రామం లోని ఒకరి ఇంట్లో నకిలీ విత్తనాలు ఉన్నయనే సమాచారం మేరకు పోలీసు లు దాడి వాటిని ఆదివారం పట్టుకున్నారు. ఈ మేరకు తాండూర్ సీఐ కుమారస్వామి ఆదివారం కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావే శంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయనే సమాచారం మేరకు కన్నెపల్లి ఎస్ఐ గంగారాం, మండల వ్యవసాయాధికారి సాయి ప్రశాంత్ సిబ్బందితో కలిసి మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని బేరి నారాయణ ఇంట్లో తనిఖీలు చేయగా 140 కిలోల నకిలీ నిషేధిత పత్తి విత్తనాలు దొరికాయన్నారు. మండల వ్యవసాయాధికారి వీటిని నకిలీ విత్తనాలుగా ధ్రువీకరించారని తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 3.50 లక్షలు ఉంటుందన్నారు. నారాయణ ఈ నకిలీ విత్తనాలను కొండగుర్ల రాజన్న, సురేష్ అనే వ్యక్తుల వద్ద నుంచి తీసుకువచ్చాడన్నారు. త్తనాలతో పాటు నారాయణ, రాజన్నను అదుపులోకి తీసుకోగా సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామన్నారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కన్నెపల్లి ఎస్ఐ గంగారాం, పోలీసులు పాల్గొన్నారు.

బెజ్జూరులో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బెజ్జూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): బాజా భజంత్రీలు, మేళాతాళాలు, పురోహితుల స్తో త్రాల మధ్య పోచమ్మ తల్లి విగ్రహ ప్ర తిష్ఠాపన కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గ్రామ స్థుల విరాళాలతో నూతనంగా నిర్మించిన పో చమ్మ ఆలయంలో పోతురాజు, పోచమ్మ విగ్ర హాలను పురోహితులు ప్రతిష్ఠించారు. అంత కుముందు హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టు ప్రదిక్షణ చేశారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, పాల్వాయి రాజ్యలక్ష్మి కార్యక్రమానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికా రు. పూజల్లో పాల్గొన్న భక్తులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ర మాదేవి దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, మాజీ సర్పంచ్ లు జగ్గాగౌడ్, చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ మనోహర్‌గౌడ్, నాయకు లు పుల్లూరి సతీష్, ఇందిరానగర్ మహంకాళి ఆలయ కమిటీ అధ్య క్షుడు దేవర వినోద్, రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు మహే ష్, ఆయల కమిటీ సభ్యులు భాస్కర్‌రాజు, శ్రీకాంత్ నాయకులు న రేందర్‌గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు



అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జైనూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గిజన గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమవుతుదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేసుంటే బీఆర్ఎస్, బీజేపీలు దీన్ని జీర్ణించుకోలేక పోతున్నాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇప్పటి నుంచే ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నామని చెప్పారు. డీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా యవతను పెద్ద మొత్తంలో పార్టీలో చేర్పించేందుకు అవగాహన కల్పిస్తున్నాని తెలిపారు. సమావేశంలో నాయకులు దేవరావ్, దండుగుల మహేష్, సుద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ప్రజావాణి'

ఆసిఫాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి నిర్వహించను న్నామని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈనెల 8వ తేదీన ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతీ సోమవారం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు కృషి

కాగజ్‌నగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు కృషి చేస్తామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవపు న్నయ్య అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు చేసేం దుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యే యంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కౌన్సి ల్ సభ్యుడు టిసురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు ఉత్పత్తి లక్ష్యం చేరిన ఆర్‌కే న్యూటెక్ గని

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే న్యూటెక్ గని చేరుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గని చేరాల్సిన లక్ష్యం లక్ష 60 వేల మెట్రిక్ టన్నులు కాగా, శనివారం నాటికి లక్ష 60 వేల 192 మెట్రిక్ టన్నులు సాధించింది. 18 రోజుల ముందుగానే లక్ష్యం చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగుల సమష్టి కృషి వల్లే లక్ష్యం సాధ్యమైందని అభినందించారు.

హెచ్‌ఎంఎస్ బ్రాంచ్ కమిటీ ఎన్నిక



కార్యవర్గాన్ని ప్రకటిస్తున్న రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సీసీసీలో ఆదివారం నిర్వహించిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో హెచ్‌ఎంఎస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ హాజరయ్యారు. ఏరియా బ్రాంచ్ నూతన ఉపాధ్యక్షుడిగా వి. అనిల్ రెడ్డి, కార్యదర్శిగా పొన్నగంటి అశోక్, కోశాధికారిబా మీస కొమురయ్య, ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శిగా దుర్గం లక్ష్మణ్, యూత్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కంకణాల రంజిత్ కుమార్, ఇతర కార్యవర్గసభ్యులతో పాటు మొత్తం 70 మందిని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన తిప్పారపు సారయ్యతో పాటుగా నాయకులు గోళ్ల సత్యనా రాయణ, బోనాల శ్రీనివాస్, కంబాల నర్సయ్య, దుర్గం వెంకటేశ్వర్లును కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. సమా వేశంలో కేంద్ర కమిటీ సభ్యుడు సారయ్య, అధ్యక్షుడు జక్కుల నారా యణ, ఆర్‌జీ-1 బ్రాంచ్ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బొగ్గు బ్లాకులు సింగరేణికే ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నూతన బొగ్గు బ్లాకులు సింగరేణి సంస్థకే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్య క్షుడు సీతారామయ్య కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు ఆదివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశా రు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మనుగడ సాధించాలంటే బొగ్గు బ్లాకుల కోసం జరిగే వేలంలో కంపెనీ ఆధ్వర్యంలో టెండర్లు వేయాలని, సత్తుప ల్లి, ఇల్లందు, తాడిచెర్ల గనులను సింగరే ణికి ఇవ్వాలన్నారు. వీవీకే ఓసీపీ, కేటీకే ఓసీపీ, ఇల్లందు ఓసీపీలలో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లకు అప్పగించకూడ దని చెప్పారు. సింగరేణి కార్మికుల ద్వారా బొగ్గును వెలికి తీయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు సారయ్య, వీరభద్ర య్య, వైవీరావు, ఎల్లయ్య, బ్రాంచ్ కార్యద ర్శులు బాజీసైదా, పోశం, రవీందర్, ఎంఆ ర్‌పీరెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్ పిట్ కార్యదర్శుల నియామకం

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాలకు హెచ్‌ఎంఎస్ పిట్ కార్యద ర్శులను నియమించారు. ఈ మేరకు బ్రాంచ్ ఉపాధ్య క్షుడు వి.అనిల్ రెడ్డి ఒక ప్రకటన విడు దల చేశారు. శ్రీరాంపూర్-1 పిట్ కార్యద ర్శిగా సందీప్, శ్రీరాంపూర్ ఓసీపీ పిట్ కార్యదర్శిగా నామాల శ్రీనివాస్, ఆర్‌కే-7 పిట్ కార్యదర్శిగా చెవ్వ ల శ్రీనివాస్, ఆర్‌కే న్యూటెక్ పిట్ కార్యద ర్శిగా తుల అనిల్‌ను నియమించారు. ఆర్‌కే -5 పిట్ కార్యదర్శిగా అశోక్, ఐకే-1ఏ పిట్ కార్యద ర్శిగా ఎర్రంశెట్టి సాయి, ఇందారం ఓసీపీ పిట్ కార్యదర్శిగా షేక్‌షావలి, ఆర్‌కే-6 పిట్ కార్యదర్శిగా తొట్ల మహేందర్, నస్పూర్ డిస్పెన్సరీ పిట్ కార్యదర్శిగా ముదాం వినోద్, ఆర్‌కే డిస్పెన్సరీ పిట్ కార్యదర్శిగా ఆర్. సురేష్, సివిల్ విభాగం పిట్ కార్యదర్శిగా ఎస్‌డీ తన్వీర్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శిగా ప్రతాప్, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్య దర్శిగా వినయ్ నియమితులయ్యారు.

నిరంతరం కార్మికుల పక్షాన నిలవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నిరంతరం కార్మి కుల పక్షాన నిలవాలని బీఎంఎస్ బొగ్గు గనుల ఇన్‌చార్జి, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీరాంపూర్-నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఎంఎస్ కార్యకర్తలు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా కార్మికుల సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చని సూచించారు. బీఎంఎస్ ఏ పార్టీకి సంబంధం లేకుండా స్వతంత్రంగా కార్మికుల పక్షాన నిలిచి పోరాడుతుందన్నారు. అనంతరం ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్, జాతీయ నాయకులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, ఎస్‌సీఎం కేఎస్ అప్పని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి, తదితరులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస రాజు, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రాగం రాజేందర్, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు రమేష్, కార్యదర్శి ప్రదీప్ కుమార్, శ్రీరాంపూర్ నాయకులు బొంపల్లి రమేష్, మల్లేష్, తిరుపతి, మహేందర్, అరుణ్ కుమార్, అన్ని గనుల పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

కోటపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూళ్లలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు ప్రభుత్వం పొడగించినట్లు కోటపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాటికే గడువు పూర్తవుతుండగా ప్రభుత్వం మరో పది రోజులు గడువు పెంచిందన్నారు. అలాగే ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్షను నిర్వహించ నుండగా దీన్ని సైతం మార్చుతూ ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్షను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

భీమారం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన '15 రోజులుగా నిలిచిన విద్యుత్' కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. భీమారం మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో ట్రాన్స్‌పార్మర్ కాలిపోవడంతో 15 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచి పోయి పంట పొలాలు బీటలు వారాయి. కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధి కారులు ఆదివారం నూతనంగా 25కేవీఏ ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేశారు. పం టలకు నీరందనుండడంతో రైతులు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

దండేపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మ దాపూర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన సిరికొండ రాయమల్లు-భాగ్య దంపతుల కూతురు రేణుక పేదింటి యువతి పెళ్లి ఖర్చు కోసం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు రూ. 10వేల ఆర్థిక సాయంను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి రాజేష్, సుద్దాల రాజారావు, గందె శ్రీనివాస్, కూడిది శ్రీనివాస్, బలుసు వినోద్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

- పాలమూరు నుంచి మంచిర్యాల జిల్లాకు గొర్రెల వలస
- అక్కడ మేత లేక జిల్లాలు దాటి ప్రయాణం
- పత్తి చేలల్లో జీవాలకు కడుపు నిండ మేత
- పంటపొలాల్లో మందలు పెట్టడంతో అదనపు రాబడి

గ్రాసం కోసం.. మైళ్లు దాటి..


పొలంలో గొర్రెల మంద


వరిపొలంలో మేస్తున్న గొర్రెలు

నెన్నెల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి)
మంచిర్యాల జిల్లాకు పాలమూరు నుంచి గొర్రెల మందలతో పెంపకందారులు వలస వచ్చారు. 20 రోజుల్లో నెన్నెల, కన్నెపల్లి, భీమిని, వేమనపల్లి, తాండూరు మండలాలకు వ్యాన్లలో దాదాపు 20 వేల గొర్రెలను తీసుకువచ్చారు. వారి జిల్లాలో జీవాలకు సరిపడ మేత లేక ఊరుగాని ఊరికివచ్చి మేపుకుంటున్నారు. వర్షాకాలం వరకు ఈ ప్రాంతంలో ఉండి ఆ తర్వాత వెళ్లిపోతామని అంటున్నారు. పత్తి సేకరించిన చేలు, యాసంగి సాగు చేయని వరి పొలాల్లో జీవాలకు కడుపు నిండ మేత లభిస్తుండగా.. పంటపొలాల్లో మందలు పెట్టి రైతులిచ్చే డబ్బులతో పెంపకందారులు లబ్ధి పొందుతున్నారు. మరోవైపు రసాయన ఎరువులు వాడి నిస్సారమవుతున్న నేలలకు మందలు పెట్టడంతో సేంద్రీయ ఎరువు లభిస్తోంది.

వందల కిలోమీటర్ల ప్రయాణం

ఉమ్మడి మహెబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు లేక ఈ ఏడు సరిగ్గా పంటలు పండలేదు. పంటపొలాలు బీళ్లుగా మారాయి. ప్రస్తుతం బోర్లు ప్రాజెక్టుల కింద రెండో పంట సాగు చేస్తుండటంతో గొర్రెలకు మేత లభించని పరిస్థితి ఉంది. అక్కడ జీవాల సంఖ్య కూడా ఎక్కువే. వాటికి సరిపడ మేత లభించక పోవడంతో దూర ప్రాంతాలకు వలసలు రాక తప్పడం లేదు. మేత కోసం మంచిర్యాల జిల్లాకు వేల సంఖ్యలో గొర్రెలను తీసుకువస్తున్నారు. దాదాపు 600 కిలోమీటర్ల దూరం నుంచి వ్యాన్లలో మందలు తెచ్చి మేపుకుంటున్నారు. అయిదారుగురు కాపరులు కలిసి వారి గొర్రెలను ఓ మందగా ఏర్పడి ఓ చోట బస ఏర్పాటు చేసుకుంటున్నారు. పొద్దంతా ఎవరి గొర్రెలు వారు మేపుకొని సాయంత్రం ఓ చోట కలుస్తారు. ఒక్కో చోట వారం పది రోజులు ఉండి ముందుకు వెళ్తారు. వర్షాలు మొదలయ్యాక తమ జిల్లాలకు మందలను తోలుకొని వెళ్తామని చెప్పారు. ఇలా ఇంటిల్లి పాదికి దూరంగా ఉంటూ ఏడాదంతా తాము సంచార జీవితమే గడుపుతామని పేర్కొన్నారు.

● మేతకు కొదువ లేదు

మంచిర్యాల జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి, పత్తి సాగవుతుంది. వరి కోతలు పూర్తి కాగా, దాదాపు పత్తి సేకరణ ముగింపు దశకు వచ్చింది. సీజన్ ముగింపులో వర్షాలు కురియడంతో పత్తి చేలల్లో లేతచిగురు వచ్చింది. పత్తి సేకరణ పూర్తి చేసిన చేలల్లో గొర్రెలను తోలి మేపుతున్నారు. పత్తి ఆకులు, వదిలేసిన లేత పత్తి కాయలను గొర్రెలు తింటున్నాయి. యాసంగి సాగు చేయని పొలాల్లోని వరి మొదళ్లు, ఎండు గడ్డిని మేస్తున్నాయి. చెరువులు, కుంటలు, ఒర్రెల్లో నీరుపెట్టి సమీప రైతుల పంట పొలాల్లో మందలు కడుతున్నారు. ఒకరోజు మందపెడితే రూ.వెయ్యి వరకు తీసు కుంటున్నారు. నాలుగు రోజుల్లో ఎకరం పొలం కలుస్తుందని, మందలు పెట్టడంతో గొర్రెల మల మూత్రాలు నేరుగా పొలంలో పడి ఎరువుగా ఉపయోగపడతాయని రైతులంటున్నారు. మంద కట్టడం పూర్తికాగానే పొలాన్ని దున్నితే ఎరువునేలలో కలిసి పోయి పోషకాలు వృధాకాకుండా ఉప యోగపడతాయని చెబుతున్నారు.

● అడుగడుగునా కష్టాలే..

కొత్త ప్రాంతాలకు రావడంతో వలస వచ్చిన కాపరులు అడుగడుగున కష్టాలనే ఎదుర్కొంటున్నారు. మైదాన ప్రాంతాల్లోనే బస ఏర్పాటు చేసుకొని మందల వద్దే పడుకొంటారు. నేలపైనే పడుకుంటారు కాబట్టి పాములు, తేళ్ల భయం వెంటాడుతుంది. వర్షం, చలి, ఎండలను తట్టుకొని గొర్రెలను కాపాడుకోవాలల్సి ఉంటుంది. గొర్రెలకు అడవి కుక్కలు, తోడేళ్ల ముప్పు పొంచి ఉంటుందని, ఒక్కో సారి కాపరులపై కూడా దాడి చేస్తా యని చెప్పారు. గొర్రెల సంఖ్య వేలల్లో ఉండటంతో స్థానిక వైద్య సిబ్బంది నుంచి సహకారం అందదు. జీవాల కు సుస్తీ చేస్తే కాపరులే డాక్టర్లుగా మారి మందులు తెచ్చి సూదులు, మందులు వేయాల్సి వస్తుంది. కొత్త వారిని చూసి కొందరు బెదిరింపులకు దిగుతారని చెబుతు న్నారు. గొర్రెలు తక్కువ ధరకు ఇవ్వాలని సతాయిస్తా రని అంటున్నారు.

ఎక్కడ మేత ఉంటే అక్కడికి వెళ్తాం



మా జిల్లాలో గొర్రెలు ఎక్కువగా ఉన్నాయి. వాటికి సరిపడా మేత అక్కడ దొరకదు. గత్యంతరం లేక ఎక్క డ మేత ఉంటే అక్కడికి వెళ్తాం. మందలను మేపుతూ వందల కిలోమీటర్లు ముదుకు వెళ్తాం. ఇంటి పట్టున ఉండేది తక్కువే. భార్యపిల్లలకు దూరంగా ఉంటూ ఏడాదంతా సంచార జీవితమే గడుపుతాం. నెల, రెం డు నెలలకోసారి ఇంటికి వెళ్లి వస్తాం. మా ప్రాంతం నుంచి దాదాపుగా 20 వేల గొర్రెలు ఇక్కడికి వలస వచ్చాయి. ఇక్కడ గాసా నికి డోకా లేదు. పొలాల్లో మం దలు కట్టడంతో ఖర్చులకు డబ్బులు కూడా వస్తున్నాయి.

- మిడిగిరి నగేష్, రామకృష్ణపల్లి, నారాయణపేట జిల్లా

బతుకుదెరువు కోసం వలసలు తప్పడం లేదు...



కొత్త ప్రాంతాలకు మందలతో వచ్చిన మేము అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గొర్రెలు అమ్మాలని, తక్కువ ధరకే ఇవ్వాలని కొందరు బెదిరింపులకు దిగుతుంటారు. దుండగులు దాడులకు పాల్పడి గొర్రెలు ఎత్తుకెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక్కో సారి పదుల సంఖ్యలో గొర్రెలు తప్పి పోతాయి. వాటి కోసం రోజుల తరబడి చెట్లు, గుట్టల వెంట తిరగాల్సి వస్తుంది. కులవృత్తిలో ఇబ్బందులు తప్పడం లేదు. అక్కడ బతుకు దెరువు లేకనే వందల కిలోమీటర్లు పొట్ట చేతపట్టుకొని ఇంత దూరం వస్తున్నాం. అన్నింటికి తట్టు కుంటూ కాలాన్ని వెళ్లదీస్తున్నాం.

-రాజలింగు, చిన్నవెంకటాపూర్

కరకట్టల నిర్మాణానికి సమాయత్తం..

(5వ పేజీ తరువాయి)

సేకరణకు సుమారు రూ. 200 కోట్ల 86 లక్షలు వెచ్చించాల్సి రాగా, కరకట్టల నిర్మాణానికి రూ. 20 కోట్ల 21 లక్షల 31వేలు, సీడీ ఎక్సవేషన్, పూడిక ఖర్చు రూ. 2 కోట్ల 48 లక్షల 43 వేలు, కరకట్ట రివిట్‌మెంట్‌కు రూ. 5 కోట్ల 25 లక్షల 51 వేలు, జీఎస్టీ, సీనరేజ్ చార్జీలు, డీఎంఎఫ్టీ, ఎస్‌ఎంఎఫ్, తదితరాలకు రూ. 6 కోట్ల 91 లక్షల 44 వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు. వాగు మధ్య నుంచి ఇరువైపులా 65 ఫీట్ల వెడల్పుతో కరకట్టలు నిర్మించాల్సి ఉన్నందున మొత్తం దాదాపు 43.28 గుంటల పట్టా భూములను సేకరించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా తోళ్లవాగులో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా కరకట్టలు నిర్మించాల్సిన అవసరం లేకుండానే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని అధికారులు ప్రతిపాదించారు. అయితే పెద్ద మొత్తంలో ఖర్చవుతుందనే ఉద్దేశ్యంతో కరకట్టల నిర్మాణాన్ని అప్పటి ప్రభుత్వం రద్దు చేసింది.

●ప్రారంభం కానున్న పనులు..

రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా మంచిర్యాల పట్టణం నీట మునుగుతుండటంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కరకట్టల నిర్మాణం చేపట్టవలసిందిగా అసెంబ్లీ సాక్షిగా విజ్ఞప్తి చేశారు. దీన్ని పరిశీలనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధిత అధికారుల నుంచి నివేదికను తెప్పించుకుంది. మొత్తంగా రూ. 250 కోట్లు అంచనా వ్యయం ఉండటంతో ఆ మేరకు నిధులు విడుదల చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఇందులో భాగంగా అసెంబ్లీ సమావేశాల్లో అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. దీంతో కరకట్టల నిర్మాణానికి మార్గం సుగమం కాగా, ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి


బెల్లంపల్లిలో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

బెల్లంపల్లి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా నగునూరు గ్రామంలో కొందరు వ్యక్తులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానించేలా చెప్పుల దండ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తే యావత్ సమాజాన్ని అవమానించినట్లేనని పేర్కొన్నారు. ఇది కేవలం విగ్రహానికే కాదు అంబేద్కర్ సిద్ధాంతాలకు రాజ్యాంగానికి సమానత్వ స్వరూపంపై తీవ్రమైన దుర్మార్గమైన దాడి అభివర్ణించారు. పోలీసు అధికారులు వెంటనే దుండగులను శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రాజనర్సు, గొమాస రాజం, మురళి, రాజుకుమార్, మల్లేశ్, సబ్బని రాజనర్సు, మంథెన శంకర్, పాల్గొన్నారు

గుంతల మయంగా రహదారి

ప్రమాదాల బారిన వాహనదారులు


ప్రమాదకరంగా మారిన కొండాపూర్ ప్రధాన రహదారి

కాసిపేట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్ యాప వద్ద ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సోమగూడెం నుంచి దేవాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్ యాప సమీపంలోని ప్రధాన రహదారి గుంతల మాయంగా మారడంతో భారీ వాహనాల టైర్లు గుంతల్లో కూరుకుపోతూ కదలలేక వాహనాలు అక్కడే చెడిపోతున్నాయి. దీం తో వెనకాల వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుం తల నుంచి బైక్‌లు వెళ్లడంతో అదుపు తప్పి కింద పడుతున్నాయి. స్థానికులు ఈ విషయంపై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికులకు అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): భవననిర్మాణ కార్మికులకు ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద తిలక్‌వాకర్ అసోసియేషన్ సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు. ప్రతి ఆదివారం కార్మికులకు,నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రత్నం రాజన్న, సంగ రామన్న, నగేశ్‌కుమార్, జెల్లి జయరాం యాదవ్, పాల్గొన్నారు.

ఘనంగా సప్తాహం భజన కార్యక్రమం

భీమిని, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని మల్లీడి గ్రామంలో ఆదివారం సప్తాహం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శివ పంచాయన తన అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ఏడు రోజుల పాటు నిరంతర భజన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలోని దేవాలయాలయంలో ఉదయం నుంచి ప్రారంభమైన భజన కార్యక్రమం ఆదివారం వరకు నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం దేవాలయంలో గణపూజతో ప్రారంభించి అనంతరం పంచామృతాలతో అభిషేక కార్యక్రమం, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్థులు, భజన పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రిని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మందమర్రిటౌన్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు గనుల వేలం పాటలను నిలిపివేసేలా చూడాలని, లేకపోతే వేలంలో పాల్గొని సింగరేణికే దక్కేలా చూడాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం ప్రజాభవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. నూతన బొగ్గు గనులు లేకపోవడం వల్ల సింగరేణికి జరుగుతున్న నష్టాన్ని వివరించారు. బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల నష్టం జరిగిందని, కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులు ప్రైవేటు వారికి వెళ్లాయన్నారు. పాల్గొని ఉంటే ఈ బ్లాకులు సింగరేణికే వచ్చేవని, దీంతో చాలా మంది ఉపాధి అవకాశాలు దొరికేవని తెలిపారు. ఇల్లెందులోని గనులు మూతపడి వైభవం కోల్పోతున్నాయని, అలాగే సింగరేణిలోని చాలా గనులు మూత పడుతున్నాయన్నారు. పూర్వ వైభవం సంతరించుకోవాలని సింగరేణికే గనులు దక్కేలా చూడాలన్నారు. దీనిపై ఉపముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

పాముకాటుతో ఒకరి మృతి

శ్రీరాంపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సీసీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి పాము కాటుతో ఒకరు మృతి చెందారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి లోని హనుమాన్ బస్తీకి చెందిన మునిమంద సంజీవ్(48) నస్పూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. గతంలో పాములు పట్టిన అనుభవం ఉండటంతో శనివారం ఒక వైన్స్‌లో నాగు పాము ఉందని, పట్టుకోవాలని ఫోన్ రావడంతో అక్కడకు వెళ్లాడు. పామును పట్టి డబ్బాలో వేస్తుండగా సంజీవ్‌ను పాము కాటు వేసింది. విష ప్రభావంతో సంజీవ్ కిందపడిపోగా, మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుగుణాకర్ పేర్కొన్నారు.

భగవద్గీత ప్రచారం

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గౌతిమనగర్‌లో ఆదివారం సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో సభ్యులు రాజు, లావణ్య, రవళి, రాజు, రాజశే ఖర్, లత, రశ్మిత, రవళి, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఇటుక బట్టీ సంఘం నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావును ఆదివారం ఇటుక బట్టీల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలను విన్నవించగా ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో సంఘం గౌరవాధ్యక్షుడిగా చింతకింది మల్లయ్యను ఎన్నుకున్నారు.

భయబ్రాంతులకు గురి చేసిన వారిపై కేసు నమోదు


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ప్రకాశ్

మంచిర్యాలక్రైం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం సీసీసీ రాయల్‌టాకీస్ సమీపంలో టీస్టాల్ నడిపే రాయిపాటి అన్వేష్‌ను భయబ్రాంతులకు గురి చేసిన ముగ్గిరిపై కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తెలిపారు. ఆదివారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నస్పూర్‌కు చెందిన ఎండీ నహీం పాషా, శ్రీరాంపూర్‌కు చెందిన కొంటు రాజేందర్ అతని స్నేహితుడు నల్ల నాగేంద్రప్రసాద్‌లు రాయల్‌టాకీస్ సమీపంలోని హరిహర టీస్టాల్ నడిపే రాయిపాటి అన్వేష్‌ను తాము విలేకరులం అంటూ ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా సెక్రటరీ అని చెబుతూ నీకు అనుమతి ఉందా అంటూ ట్రేడ్ లైసెన్స్ లేకుండా టీ స్టాల్ నడుపుతున్నావంటూ బెదిరింపులకు గురి చేశారు. డబ్బులు ఇవ్వాలని బెదిరించినప్పటికీ అన్వేష్ డబ్బులు ఇవ్వకపోవడంతో షాపు ఎట్లా నడుపుతావంటూ బెదిరింపులకు గురి చేయడంతో అతనికి ఫోన్‌పే ద్వారా పదివేల రూపాయలు చెల్లించాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే అంతు చూస్తామని బెదిరించాడు. అన్వేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేసి నిందితులలో నహీం పాషా, కొంటు రాజేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నల్ల నాగేంద్రప్రసాద్ పరారీలో ఉన్నాడు. నహీం పాషా ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీగా పని చేస్తున్నాడు. ఎలక్షన్ సమయంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి అప్పుల పాలయ్యాడు. దీంతో వీరు ముగ్గురు ఎలాగైన డబ్బులు సంపా దించాలని ఆలోచనతో ఆర్టీఐ యాక్టు ద్వారా సమాచారం సేకరించి తక్కువ ధరలకు భూములు కొన్న సమాచారం సేకరించి వారిని భయబ్రాంతులకు గురి చేసేవారు. గతంలో ఎవరైన బాధితులు ఉన్నట్లయితే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

బియ్యం లారీ చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

మంచిర్యాల క్రైం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం బియ్యం లారీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మార్చి 2న అగ్గ దేవారెడ్డి పోలీసులకు తన పార్క్ చేసిన రేషన్ బియ్యం లారీ చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేసిన పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. మార్చి 2న అగ్గ దేవారెడ్డి పోలీసులకు తన పార్క్‌చేసిన రేషన్ బియ్యం లారీ చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశాడు. తన డ్రైవర్ మేకల సురేష్ ఏసీసీ మంచిర్యాలలోని ఎఫ్‌సీఐ గోదాంనందు పార్కింగ్ చేసిన లారీ చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆదివారం పాత మంచిర్యాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు, ఒక ఆటో, లారీతో వస్తుండగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా దామనపల్లి వెంకటేష్, తంగళ్లపల్లి రమేష్, వారణాసి సంపత్‌లు చోరీకి పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. దొంగతనం కేసులో త్వరితగతిన పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ప్రమోద్‌రావు, ఎస్సై ప్రవీణ్‌ను, సిబ్బంది మహేష్, ఉపేందర్, లక్ష్మణ్, సుబ్బారాలను ఏసీపీ అభినందించారు.

మహాసభకు తరలిన పద్మశాలీలు

దండేపల్లి, మార్చి9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ జరిగిప ఆఖిల భారత పద్మశాలి 17వ మహాసభ, 8వ తెలంగాణ పద్మశాలి మహాసభకు ఆదివారం దండేపల్లి మండలం నుంచి ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈ మహాసభలకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పోన్నం ప్రభాకర్ హాజరుఅయ్యారు. పద్మశాలీల హక్కుల సాధన కోసం, రానున్న స్థానిక సంస్థల పద్మశాలి జనాభాకు అనుగుణంగా సీటు కేటాయించాలని, చట్టసభలో పద్మశాలీలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్‌తో ఈ మహాసభను ఏర్పాటు చేశారు.

తరలివెళ్లిన వారిలో దండేపల్లి మండల పద్మశాలి సంఘం నాయకులు ఉన్నారు.

లాంగ్‌వాల్ ప్రాజెక్టును రద్దు చేసేందుకు సింగరేణిపై ఒత్తిడి తేవాలి

బెల్లంపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శాంతిఖని గనిలో లాంగ్‌వాల్ ప్రాజెక్టు విస్తరణ విషయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సింగరేణిపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రాజెక్టును రద్దు చేసే విధంగా చూడాలని నిర్వాసిత గ్రామాల ప్రజలు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లాంగ్‌వాల్ ప్రాజె క్టుపై గ్రామస్తులు ఆందోళనకు గురవుతుంటే ఎమ్మెల్యే వినోద్ మౌనంగా ఉండడం సరైంది కాదన్నారు. గ్రామస్థులు రైతుల పక్షాన ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. వందలాది ఎకరాల్లో లాంగ్‌వాల్ ప్రాజెక్టు వల్ల నష్టం వాటిల్లుతున్న ఎమ్మెల్యే మౌనంగా ఉండడం సరైంది కాదన్నారు. రైతుల పక్షాన నిలబడి సింగరేణిపై ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు న్యాయం చేకూరే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు లాంగ్‌వాల్ ప్రాజెక్టుపై పోరాటం చేస్తుంటే పోలీసులు నిర్బంధంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపారని పేర్కొన్నారు. వెంటనే ఎమ్మెల్యే వినోద్ ప్రజల పక్షాన, రైతుల పక్షాన నిలబడి లాంగ్‌వాల్ ప్రాజెక్టు రద్దు చేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

నేడు గంగాధర దేవాలయ ప్రథమ వార్షిక మహోత్సవం

నెన్నెల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గంగాధర దేవాలయ ప్రథమ వార్షిక మహోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువేరు సుదర్శన్ తెలిపారు. యాజ్ఞీకులు కార్తీక్‌శర్మ, సుహాస్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తారని పేర్కొన్నారు. గురు ప్రార్థన, సంకల్పము, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వాచనము, రక్షాబంధనము, పంచగవ్య ప్రాశన, ఋత్విక్ వర్ణన, నవగ్రహ, చతుర్లింగతో మండల దేవతా స్థాపన పూజలు, అష్టోత్తర శతఘటాభిషేకము, అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమము, నవగ్రహ హోమము, స్థాపిత మంటప దేవత హోమాలు, రుద్ర హోమము, జయాదులు, హోమ పూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, మహాదాశీర్వచనము, పండిత సత్కారములు నిర్వహిస్తామని వివరించారు. పరిసర గ్రామాల భక్తులు మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

మూలన పడి..తుప్పు పట్టి

పనికి రాకుండా పోయిన స్వచ్ఛభారత్ రిక్షాలు


ముత్యంపేట గ్రామ పంచాయతీ కార్యలయం వెనుక పడేసిన స్వచ్ఛభారత్ రిక్షాలు

దండేపల్లి, మార్చి9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్తను తొలగించేదుకు ప్రభుత్వం లక్షల రూపాయ లు వెచ్చించి గ్రామపంచాయతీలకు పంపించిన స్వచ్ఛభారత్ రిక్షాలు మూలనపడివేశారు. తొమ్మిదేళ్ల కిందట గత ప్రభుత్వం ఒక్కో రిక్షాకు రూ.10వేలు వెచ్చించి కొనుగోలు చేసి పంచాయతీలకు అప్పగిం చింది. గ్రామ జనాభా ఆధారంగా ఒక్కో గ్రామానికి మూడు నుంచి ఎనిమిది వరకు రిక్షాలు అందజేశారు. పంచాయతీల్లో చెత్త చెదారాన్ని సేకరించేందుకు కొంత కాలం బాగానే పని చేశాయి. పంచాయతీలకు గత ప్రభుత్వం ట్రాక్టర్లు అందుబాటులోకి తీసుకవచ్చి ప్రతి పంచాయతీకి ఒక ట్రాక్టర్లు, ట్రాలీని కేటా యించింది. ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు ట్రాలీతో కార్మికులు ప్రతి రోజు చెత్త సేకరిస్తున్నారు. దీంతో గతంలో చెత్త కోసం కేటయించిన స్వచ్ఛభారత్ రిక్షాలు మూలన పడ్డాయి. దీంతో వాటిని ఉపయోగించకుండా వదిలివేయడంతో రిక్షాలు తుప్పు పట్టాయి. మరి కొన్ని గ్రామాలోని రిక్షాల విడిభాగాలను దొంగలు ఎత్తుకెళ్లారు.

దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక మూలకు మూడు స్వచ్ఛభారత్ రిక్షాలు ఇప్పటికీ ఈవిధంగా దర్శనమిస్తున్నాయి.

నిలిచిన రాయితీ గడ్డి విత్తనాలు



రాయితీ గడ్డి విత్తనాలు సరఫరా కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగి ఆరం భంలోనే ఏటా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బడ్జెట్ కేటాయించేది. కానీ ఈ సారి కేటాయిం చక పోవడం తో రాయితీ గడ్డి విత్తనాల పంపిణీ నిలిచిపోయింది.

- పశుగ్రాసం పెంచడానికి తప్పని తిప్పలు
- ఆందోళనలో అన్నదాతలు
- ముందస్తు చర్యలు చేపట్టని అధికారులు
- జిల్లాలో 10,17,833 పశువులు

ఆసిఫాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో పశుపోషణ భారంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏటా పంపిణీ చేసే గడ్డి విత్తనాల సరఫరాలో ఈ ఏడాది అంతరాయం ఏర్పడింది. దీంతో పశుగ్రాసం లభించక మూగజీవాలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. జిల్లా లోని 15 మండలాల పరిధిలో వ్యవసాయం పైనే ఆధారపడి ఎక్కువ కుటుంబాలు ఉన్నాయి. వీరు వ్యవసాయంతో పాటు పాడి సంపదను సైతం పోషించుకుంటారు. పశు పోషణకు గడ్డి తప్పనిసరిగా అవసరం ఉంటుంది. ప్రస్తుతం వేసవి ఎండలు ముదరడంతో అటవీప్రాంతంలో గడ్డి దొరకని పరిస్థితి ఉంది. రైతులు తమ భూముల్లోనే గడ్డి పెంచుకుంటే తప్ప పశువులకు గ్రాసం లభ్యం కాదు. దీని కోసం అధికారులు గడ్డి విత్తనాలు పంపిణీ చేసి రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకు దాని ఊసే లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

● 75శాతం రాయితీపై..

ఏటా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు సరఫరా చేసేవారు. ఇందు కోసం బడ్జెట్ కేటాయించి కొనుగోలు చేసి రైతులకు ఇచ్చేవారు. ఈ విత్తనాలు ప్రతి ఏడాది డిసెంబరు, జనవరి నెలల్లో పశువైద్యశాలలకు చేర్చి అక్కడ నుంచి రైతులకు రాయితీపై అందించేవారు. కాగా ఈ ఏడాది రాయితీ విత్తనాలకు నిధులు కేటాయించకపోవడంతో ఈసారి పంపిణీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. యాసంగి ఆరంభంలో పంపిణీ చేసే గడ్డి విత్తనాలు రైతులు వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగు చేస్తారు. దీని వల్ల పశు గ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేవారు. కానీ ఈసారి ఇప్పటి వరకు కూడా గడ్డి విత్తనాలు పశు వైద్యశాలలకు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 10,17,833 పశువులు ఉన్నాయి. ఇందులో ఆవులు 2,78,674, బర్రెలు 51,354, గొర్రెలు 83,813, మేకలు 1,84,726 ఉన్నట్లు పశువైద్యాధికారులు చెబుతున్నారు.

● ప్రత్యామ్నాయ చర్యలు..

గడ్డి విత్తనాలు ఇప్పటివరకు అందకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నారు. జొన్న, మొక్కజొన్న పంటల వైపు దృష్టి సారించారు. తమ భూముల్లో బోర్ల ద్వారా బిందు సేద్యంతో జొన్న, మొక్కజొన్నను పండిస్తున్నారు. జిల్లాలో ఈఏడాది యాసంగి సీజన్‌లో జొన్న 10,202 ఎక రాలు, మొక్కజొన్న 2,560 ఎకరాలలో సాగు చేస్తున్నారు. బోర్లు ఉన్నవారు ఎలాగైనా తమ పశు వులను కాపాడుకోవాలని సాగు చేస్తుంటే వర్షాధా రిత పంటల రైతులు మాత్రం పశు గ్రాసం బయటి నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొం టున్నాయి. జిల్లాలో యాసంగిలో వరి సాగు సుమా రు 30 వేల ఎకరాలకు మంచి సాగయ్యే పరిస్థితి లేదు. దీంతో పశుగ్రాసం స్థానికంగా లభించడం కష్టతరంగా మారింది. పశుగ్రాసం కోసం రైతులు ఇతర జిల్లాలకే వెళ్లాల్సి ఉంటుంది. అక్కడికి వెళితే వాహనం అద్దె తడిసి మో పెడవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం గడ్డి విత్తనాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం నుంచి రాలేదు..

ఈ ఏడాది రాయితీపై గడ్డి విత్తనాలు ప్రభుత్వం నుంచి రాలేదు. జిల్లాకు యాసంగిలో ఒక మెట్రిక్ టన్ను విత్తనాలు అవసరమని నివేదికలు పంపించాం. కానీ ప్రభుత్వం నుంచి గడ్డి విత్తనాలు రాలేదు. గత ఏడాది జూన్, జూలైలో జిల్లాకు 6.5 మెట్రిక్ ట న్నుల గడ్డి విత్తనాలు రావ డంతో పంపిణీ చేశాం. ప్రభుత్వం నుంచి వస్తే రైతులకు అందజేస్తాం.

- మురళి క్రిష్ణ, పశువైద్యాధికారి, ఆసిఫాబాద్

మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

- ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాల

ఆసిఫాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం లోని మెడికల్ కళా శాలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఖరారు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ లోని ఎగ్జిబీషన్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలీ సంఘం 17వ మహాసభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలకు బాపూజీ పేరును పెడుతున్నట్లు ప్రకటించారు. కళాశాల ఏర్పాటు అయినప్పటి నుంచి ఈ ప్రాంతంలో తెలంగాణవాదులు, పద్మశాలీలు మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులకు, కలెక్టర్‌తో పాటు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రాంత ప్రజల విన్నపం మేరకు సీఎం బాపూజీ పేరును పెడుతున్నట్లు ప్రకటించారు.

మార్లవాయిని సందర్శించిన ఎన్‌ఆర్‌ఐ బృందం



డార్ఫ్ దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

జైనూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మార్లవాయి గ్రామాన్ని ఆదివారం అమెరికాకు చెందిన ఎన్‌ఆర్‌ఐ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం పద్మశ్రీ కనకరాజు కుటుంబ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయలను గ్రామస్థులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం బాలుర ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. తాము సైతం విద్యార్థి దశలో బాగా చదువుకొని ప్రస్తుతం అమెరికాలోని కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్నామన్నారు. మాతృ దేశ ప్రజలకు సేవలు అందించాలని గ్రామాలను దత్తత తీసుకుంటు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా కుమరం భీం జిల్లాలోని మార్లవాయి గ్రామాన్ని సందర్శించామని చెప్పారు. యువత లక్ష్యం కోసం క్రమశిక్షణతో చదువాలని బృందం సభ్యులు సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ వైటీపీ బృందం సభ్యులు ప్రసన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి జాతర

కెరమెరి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి రోజున ప్రారంభమైన మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి జాతర ఆదివారం ముగిసింది. చివరిరోజు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రంగులరాట్నంపై కూర్చుని పిల్లలు సందడి చేశారు. మహిళలు ఆయా దుకాణాల్లో సామగ్రిని కొనుగోలు చేశారు. జైనూరు, నార్నూర్, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కు లు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరలో భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేశారు.

కాగజ్‌నగర్‌లో 'మన ఊరు- మన సారె'



శోభాయాత్ర నిర్వహిస్తున్న మహిళలు

కాగజ్‌నగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మన ఊరు-మన సారె కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. మహిళలు పట్టణంలో శోభాయాత్ర నిర్వహిం చారు. పెంచికల్‌పేటకు చెందిన కోడళ్లు, కుమార్తెలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శంకరయ్య, నాయకులు చిలువేరు సత్యనారాయణ, పాలేపు మురళీధర్, ఘనపురం ప్రకాష్, రాచకొండ గిరిష్, చిలువేరు సుధాకర్, కొలిపాక కృష్ణమూర్తి, తూడురు విజయకుమార్, ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు వంగల అన్నపూర్ణ, ఘనపురం పద్మ, పాలేపు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

క్రీడాకారులకు ప్రోత్సాహం

బెజ్జూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మారుమూల గ్రామాల్లోని క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహాన్ని అందిస్తామని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం దండె విఠల్, రాచకొండ మాయ-శ్రీవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలపై మక్కువ ఏర్పరుచుకోవడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి గ్రామానికి పేరు తీసుకరావాలని చెప్పారు. క్రీడల్లో ఆసక్తి గల యువతకు తగిన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ సిడాం గణపతి, టీపీసీసీ సభ్యుడు అర్షత్‌హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, మాజీ జడ్పీటీసీ పుష్పలత, మాజీ సర్పంచ్‌లు జగ్గాగౌడ్, విశ్వేశ్వర్, సుగుణ, నాయకులు పెంటయ్య, రాజన్న, నిర్వాహకుడు ఆదర్శ్ పాల్గొన్నారు.

భీమన్నకు భక్తుల మొక్కులు



భీమన్నకు మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు

రెబ్బెన, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసిన గోండుల ఆరాధ్య దైవం గోలేటి భీమన్న జాతర సందర్భంగా ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు పలు మండలాల నుంచి భక్తులు తరలి వచ్చి భీమన్నకు మొక్కులు సమర్పించుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం సిం గరేణి యాజమాన్యం ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పులిహోర పెట్టారు.

నిరుపేదలకు నిత్యావసరాలు అందజేత

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ దారుల్ అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం రంజాన్‌ను పురస్కరించుకుని నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి ముఫకం అహ్మద్ మాట్లాడుతూ పట్టణంలోని ఆయా వార్డుల్లోని 115 మంది నిరుపేదలకు బియ్యం, పప్పు, శక్కర, నూనె తదితర నిత్యా వసర సరుకులు అందజేశామన్నారు. సరుకులతో పాటు రూ. 500 అందజేశామ న్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి నిరుపేదలైన దివ్యాంగులు, వితంతువులు, మహిళలకు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు హఫీజ్, రియాజ్, శాకీర్, రహీం మల్నాస్, ముఖీమ్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్యాయత్నం

తిర్యాణి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తిర్యాణి పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న టీఎస్‌ఎస్‌పీ కానిస్టేబుల్ ముద్దసాని పవన్(25) అనే యువకుడు ఆదివారం గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తిర్యాణి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. 2024 బ్యాచ్‌కు చెందిన పవన్‌కు గతం నుంచి ఆరోగ్య సమస్యలు ఉండేవి. ఇదే క్రమంలో మధ్యాహ్నం తిర్యాణి-తాండూరు మార్గమధ్యలో గడ్డి మందు తాగాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి పవన్‌ను తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మంచిర్యాలకు తరలించారు. పవన్ మంచిర్యాల జిల్లా లక్సెటిపేట మండలం రాజంపేటకు చెందినవాడని, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఎస్సై తెలిపారు.

పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జ్యోతిబా పూలే, భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాల సాధనకు మాలీ మహా సంఘం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఉమేష్‌రావు డోలే అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఇందు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి ఎస్టీ హోదా బిల్లు అమోదించేలా కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాలీ కులస్తులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వారికే ఎక్కువ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించే సావిత్రిబాయిపూలే వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపుని చ్చారు. సమావేశంలో శంకర్, మెంగాజీ, దత్తు, బాబురావు పాల్గొన్నారు.

మహాసభకు తరలి వెళ్లిన పద్మశాలీలు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న పద్మశాలీలు

ఆసిఫాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలీ అఖిల భారత మహాసభలకు జిల్లా నుంచి పద్మశాలీలు భారీగా తరలి వెళ్లారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల అంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా నలుమూ లల నుంచి పద్మశాలీలు తరలివెళ్లారు. పద్మశాలీల సమస్యల పరిష్కారానికి మహాసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు కనకయ్య, శంకర్, శ్రీకాంత్, లింగయ్య, శ్రీకాంత్, రమేశ్, చందు, మంగ, సునీత ఉన్నారు.

108లో ప్రసవం



చిన్నారిని అందజేస్తున్న సిబ్బంది

ఆసిఫాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): చిర్రకుంట గ్రామానికి చెందిన గర్భిణిని 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమ ధ్యలో వాహనంలో ఆదివారం ప్రసవించింది. మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన హారికను 108 సిబ్బంది ఈఎంటి వెంకటేష్, పైలట్ కార్తీక్ ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. సిబ్బంది సహకారంతో హారిక ప్రసవించి ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

వేతన వేదన

● కనీస వేతనాలకు నోచకోని పంచాయతీ కార్మికులు



పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

చింతలమానేపల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నిత్యం పారిశుధ్య పనులు చేస్తూ గ్రామా లను పరిశుభ్రంగా మారుస్తున్న పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనం అందక వేదన చెందుతున్నారు. గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులు కనీస వేతన అమలుకు నోచుకోవడం లేదు. 30 ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులను 2019లో మల్టీపర్పస్ వర్కర్స్‌గా గుర్తించింది. కార్మికులుగా ఉన్నప్పుడు నెలకు రూ. 8,500 ఇచ్చిన ప్రభుత్వం ఎంపీడబ్ల్యూలుగా మార్చినప్పుడు వెయ్యి రూపాయల వేతనం పెంచి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుంది. తమకు కనీస వేతనం అందించాలని కార్మికులు పలు సార్లు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించడం లేదు. తమకు కనీస వేతనం అందించాలని, అందరి లాగు తమకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఫ్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చింది. తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు.

మల్టీపర్పస్ విధానంతో..

బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 లో జీవో ఎంఎస్ 51తో అప్పటి పంచాయతీ కార్మికులుగా ఉన్న వారిని మల్టీపర్పస్ వర్కర్‌లుగా మార్చింది. వాచ్‌మెన్, పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్, కారోబార్, పంపు ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, తదితర విభాగాల్లో కార్మికులు పని చేస్తున్నారు. చింతలమానేపల్లి మండలంలో 19 గ్రామ పంచాయతీలుండగా 57 మంది కార్మికులు ఉన్నారు. వీరు వివిధ పనుల్లో పంచాయతీ కార్మికులుగా ఉన్నారు. వీరితో పాటు అవసరాన్ని బట్టి తాత్కాలికంగా పని చేసే వారికి నెలకు రూ. నాలుగు వేలు, ఐదు వేలు చెల్లిస్తున్నారు. నాటి నుండి అదే వేతనంతో కార్మికులు జీవితాలను గడుపుతున్నారు.

పట్టించుకోని యంత్రాంగం..

పంచాయతీ కార్మికులు విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాల భారిన పడ్డా ..ప్రాణాలు కోల్పోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. వేతనాలు మూడు, నాలుగు నెలలకోసారి చెల్లిస్తుండటంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు పని చేసే కార్మికులకు ప్రభుత్వం తరుపున చెల్లించాల్సిన కనీస సదుపాయాలైన గ్లౌజులు, మాస్కులు కానీ, పని పూర్తైన తర్వాత చేతులు శుభ్రం చేసుకునేందుకు సబ్బు, నూనె వంటివి ప్రభుత్వం అందజేయడం లేదు. ఫలితంగా కొన్ని చోట్ల కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనం ఇవ్వడంతో పాటు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించినట్లుగా వైద్య సదుపాయాలు, అమలు చేయాలని కోరుతున్నారు.



కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని మండల, జిల్లా కేంద్రాలతో పాటు, అసెంబ్లీ ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. కనీస వేతనంతో పాటు పని భారం తగ్గించాలి. ప్రమాదంలో గాయ పడ్డవారిని, మరణించిన వారిని సైతం పట్టించుకోవడం లేదు.

- డోర్లికర్, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు